## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను


* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* …స విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు …క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**96665 56646**




బుధవారం 26-11-2025 | పేజీలు : 9

# ఎన్నికల కోడ్ అమల్లోకి



- నగదు పై జాగ్రత్త
- ఆదమరిస్తే అంతే..!
- అధిక నగదుకు పత్రాలు తప్పనిసరి
- ప్రభుత్వ నిబంధనలు బేషరత్

4లో



7లో

## పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎంపీడీవో

## పోచమ్మ రేవు హై లెవల్ బ్రిడ్జ్ శంకుస్థాపన



5లో



6లో

## మహిళల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

* స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు
* మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ




# వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ ఆర్.సి నవంబర్ 25 (ప్రజా జ్యోతి) : బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డ్వాక్రా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల రాయితీని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు గాను మొత్తం 3 కోట్లు 60 లక్షల రూపాయల విలువైన రాయితీ చెక్కులను 3,465 మహిళా సంఘాలకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ మహిళా శక్తీకరణ, స్వయం ఉపాధి మరియు గ్రామీణ ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర అపారమని తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాలేఖ్, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, సొసైటీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, మాజీ ఎంపీపీ ఎజాస్, నాయకులు మోహన్ నాయక్, బాబా, యండి దావూద్, వహాబ్, పట్టణ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలకు ప్రత్యేక పరీక్షలు

* వైద్యాధికారి డాక్టర్ సురేష్



రామారెడ్డి నవంబర్ 25 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి ప్రభుత్వ దవాఖానాలో డాక్టర్ సురేష్ 32 మంది గర్భిణీలకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరం ఉన్న వారి నుండి రక్తం సేకరించి వారికి అవసరమైన పరీక్షలు చేయించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి అవగాహన కల్పించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణీలు మంచి పౌష్టికమైన ఆహారం తీసుకోవాలి.ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ప్రభుత్వ దవాఖానాకు వచ్చి తెలిపినచో వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుంది. అని తెలపడం జరిగింది అనంతరం ఆశ మీటింగ్ ఏఎన్ఎం లకు సీజనల్ వ్యాధుల పై ప్రజలకు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలలో అవేర్నెస్ కలిపించి సీజనల్ వ్యాదులను రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, వైద్య సిబ్బంది, గర్భిణులు,పాల్గొన్నారు.

# చీరల పంపిణీ డ్వాక్రా మహిళలకు మాత్రమేనా

* బిఆర్ఎస్ నాయకుల నిరసన

రామారెడ్డి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న చీరల పంపిణీ పై మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డితో కలిసి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాస్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. డ్వాక్రా మహిళలకు మాత్రమే చీరలు పంపిని చేయటం ఎంత వరకు సమంజసం డ్వాక్రా గ్రూప్ లో ఉన్న మహిళల కు మాత్రమే చీరలు,గ్రూప్ లో లేని వారు మహిళలు కాదా అని ప్రశ్నించటం జరిగినది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలయిన ఇప్పటి వరకు బతుకమ్మ పండగకు ఒక్కసారి కూడా చీరల పంపిణీ చేయడం జరగలేదు మండలంలో 12 వేల మంది మహిళలు ఉండగా కేవలం 7500 చీరలు మాత్రమే మండలానికి రావడం జరిగింది. సుమారు ఇంకా 40



శాతం చీరలు రావలసి ఉంది మండలంలో ప్రతి మహిళకు చీరలు ఇవ్వవలెనని లేని యెడల బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైనారిటీలకు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రంజాన్ తోఫా ను, క్రిస్టియన్స్ కు క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ కానుక ఇవ్వడం జరిగింది.ప్రస్తుత అధికార పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత మోసపూరితమైన హామీలు ఇచ్చి ఏ ఒక్కదానిని కూడా నెరవేర్చలేక పోతున్నది ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూ ఉంటది అని చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సర్పారెడ్డి, రైతు బంధు మాజీ జిల్లా డైరెక్టర్ రాజేందర్, మాజీ ఏఎంసి డైరెక్టర్ సిద్ద రాములు, బాల్ దేవ్ అంజయ్య, జంగం లింగం, హన్మోళ్ల రాజయ్య, ఇస్సాపేట బైరయ్య, బాలమల్లు, దుబ్బాక లక్ష్మణ్, కుశనుల్లా రాజు, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగినది.

# బిఆర్ఎస్ వీడి యువత కాంగ్రెస్‌లోకి..

* ఎమ్మెల్యే అభివృద్ధి పనులకు ఆకర్షితులై బస్వన్నపల్లి నాయకుల భారీ జాయినింగ్

రాజంపేట నవంబర్ 25 (ప్రజా జ్యోతి) : ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండల పరిధిలోని బస్వన్నపల్లి గ్రామానికి చెందిన మర్రి సునీల్ రెడ్డి సహా పలువురు యువ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నుంచి వైదొలిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే ప్రోత్సహిస్తున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాల అమలు పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, యూత్



అధ్యక్షులు సల్మాన్, గ్రామ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సహదేవ్, బచ్చం గారి రవి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి వేగం పెరగడంతో యువత కాంగ్రెస్ వైపు ఆకర్షితమవుతున్నారని నాయకులు పేర్కొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలో బీసీలపై కాంగ్రెస్ కపట ప్రేమ..

* తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోషి..

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 25. (ప్రజా జ్యోతి) : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్క సంతోషి మాట్లాడుతూ తెలంగాణలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జిల్లాల వారీగా నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. జీవో నం.46 ప్రకారం 50% రిజర్వేషన్లతో స్థానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఇందులో ఎస్సీ,



ఎస్టీ, ల పంచాయతీలు యథాతథంగా ఉండగ, 22% రిజర్వేషన్ మాత్రమే అమలు చేస్తుండటంతో పలుచోట్ల బీసీ రిజర్వేషన్లకు మాత్రమే అన్యాయం జరిగిందని బీసీలకు 46 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం 22 శాతం ఇచ్చి పబ్బం గడుపుకుంటుందని స్థానిక సంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు సముచిత న్యాయం కలిపించకుంటే బీసీ రాజ్యాధికార పార్టీ పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి సిద్ధపడతామని బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు కూడా బీసీలపై మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నాయని 42% రిజర్వేషన్ అమలు చేయకుంటే బీసీలు చూస్తూ ఊరుకోరని బీసీలంతా ఏకమైతే రాజ్యాధికారం బీసీల దేనని ఈ విషయాన్ని పెత్తందారులు బడా నాయకులు గుర్తుంచుకోవాలని తెలియజేశారు...



# కాలభైరవ స్వామికి సింధూర పూజలు



రామారెడ్డి నవంబర్ 25 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి దక్షిణ కాశీగా పిలవబడుతున్న పుణ్య క్షేత్రం, స్వామివారికి మంగళవారం సందర్భంగా పూలమాలలతో అలంకరించి సింధూర పూజలను నిర్వహించారు. తదుపరి భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సహాయకులు నాగరాజు, భరత్, శ్యామ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు నాయకుడు

# నరసింహారెడ్డికి విప్లవ జోహార్లు

- **పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ**
- **సిపిఎం కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**



కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 25. (ప్రజాజ్యోతి) : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ వి ఎల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది సోమవారం రాత్రి 10 గంటల 30 నిమిషాలకు గుండెపోటుతో మరణించడం జరిగింది మంగళవారం ఉదయం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ నరసింహారెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఆయన కామారెడ్డి జిల్లాతో పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిరుపేదల కోసం కార్మిక వర్గం కోసం గత 40 సంవత్సరాలుగా నిరంతరం ప్రజల కోసమే పోరాటాలు చేసిన చరిత్ర ఆయనది అదే విధంగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం నిర్వహించి పోరాటాల ద్వారా ఏదైనా సాధించుకోవచ్చని నమ్మిన సిద్ధాంతాలను కట్టుబడి చివరి శ్వాస వరకు అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని నిస్వార్ధంగా పనిచేసిన వ్యక్తిని కోల్పోవడం కామారెడ్డి జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి నష్టమని అన్నారు ఎన్నో ప్రజాస్వామిక ఉద్యమాల్లో ఆయనతో కలిసి పనిచేయడం జరిగిందని ప్రజాసామికవాది పేదల పక్షపాతి అయినా కామ్రేడ్ నరసింహారెడ్డి కి వినమ్రంగా నివాళులు అర్పిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ముదాం అరుణ్ కుమార్, వెంకట్ గౌడ్ ,మోతిరామ్ నాయక్ , కొత్త నరసింహులు, మోహన్ , దశరథ్ సత్యం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## లింబూర్ గ్రామానికి చెందిన హబీబ్ ఖాన్‌కు

# ఇసుక డంపుల వేలం పాట లభ్యం

జుక్కల్ ఆర్సి, నవంబర్ 25, ప్రజా జ్యోతి : డోంగ్లి మండల పరిధిలో మంగళవారం నిర్వహించిన ఇసుక డంపుల వేలం పాటలో లింబూర్ గ్రామానికి చెందిన పటన్ హబీబ్ ఖాన్ రూ.50,100కు డంపులను గెలుచుకున్నారు. ఈ వేలం పాటలో మద్నూర్ మండలం మరియు డోంగ్లి మండలాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేలంపాటను మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా పర్యవేక్షించగా, మొగ జిపిఓ రాజు సహా రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, పారదర్శకంగా ముగిసిందని అధికారులు తెలిపారు.




## గాంధారిలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

# వడ్డీలేని రుణాల చెక్కుల అందజేత

గాంధారి, నవంబర్ 25(ప్రజాజ్యోతి) : గాంధారి మండల కేంద్రంలో మంగళవారం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జిల్లా కలెక్టర్ అసిస్ సంగ్వాన్, జిల్లా డిఆర్డిఓ, జిల్లా సమాఖ్య ప్రతినిధులు మరియు మండల సమైక్య అధ్యక్షురాలు జి. పుష్ప రాణి కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మహిళా శక్తీకరణ దిశగా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయ కార్యక్రమం కింద మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మరియు వడ్డీ రాయితీ చెక్కులు అందజేయడం జరిగింది. మొత్తం 4,355 సంఘాలకు రూ. 3 కోట్లు 78 లక్షల రాయితీ చెక్కులు మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు, ఎమ్మార్వో రేణుక చౌహాన్, ఎంపీడీవో రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్, అలాగే ఐకేపీ సిబ్బందిలో మండల సమైక్య ఏపిఎం ప్రసన్నకుమార్, మండల సమైక్య అధ్యక్షురాలు జి. పుష్ప రాణి, సమైక్య అకౌంటెంట్ సుధాకర్, సీసీలు గౌర్రె రాములు, కాంత్ రెడ్డి, కాశీనాథ్ గౌడ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గాంధారిలో ఘనంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ నేతృత్వంలో చీరల & వడ్డీ రహిత రుణాల కార్యక్రమం

గాంధారి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి ) : గాంధారి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ మరియు మహిళలకు వడ్డీ రహిత రుణాల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తో కలిసి ఆయన మహిళా సంఘాలకు రూ. 3.78 కోట్లు విలువైన వడ్డీ రహిత రుణాల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా, మండలంలోని ఆడబిడ్డలు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తిలకం పెట్టి, బోనాలతో ఘనంగా స్వాగతం చేశారు. ఎమ్మెల్యే చీరలను ఆడబిడ్డలకు అందజేశారు. సభలో మాట్లాడిన మదన్ మోహన్ రావు, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై వివరించారు. ముఖ్యంగా ఇందిరమ్మ క్యాంటీన్, ఇందిరమ్మ హౌసింగ్, మహిళా శక్తి బృందాల అభివృద్ధి, స్వయం సహాయ సంఘాల కోసం పెట్రోల్ బంక్ స్థాపనకు అవసరమైన భూములను ప్రభుత్వం గుర్తించినట్లు తెలిపారు. గ్రామ



మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా, గాంధారి మండల కేంద్రంలో ఇందిరా క్రాంతి మహిళా సంఘాల కార్యకలాపాల కోసం ప్రత్యేక భవన నిర్మాణాన్ని త్వరలో చేపడతామని ఎమ్మెల్యే ప్రకటించారు.ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత, ఇందిరమ్మ చీరలు, వడ్డీ రహిత రుణాలు మరియు హామీతో ఆడబిడ్డలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమల్లోకి

- నగదు పై జాగ్రత్త
- ఆదమరిస్తే అంతే..!
- అధిక నగదుకు పత్రాలు తప్పనిసరి
- ప్రభుత్వా నిబంధనలు బేషరత్



**రామారెడ్డి నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :** అమల్లోకి ఎన్నికల కోడ్ మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఈసీ ప్రకటించిన విషయం తెలిసినదే. అయితే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రజల వద్ద మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్..! చేస్తారు.తెలంగాణ పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల నాగార మోగుతున్న తరుణం.రాష్ట్ర ఎన్నికల సంఘం ఐదు దశల్లో ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మూడు విడతలుగా ఎన్నికల ప్రక్రియను నియమించనున్నట్లు ప్రభుత్వం తేదీలను ఖరారు చేసింది. నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి కోడ్ ముగిసే వరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకెళ్లడం పై నిబంధనలు సరైన పత్రాలు లేని నగదును అధికారులు సీజ్ చేసి, ఐటీ అధికారులకు అందిస్తారు. నగదు ఉన్నట్లయితే ప్రజలు తగిన ఆధారాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. తెలంగాణ పల్లెల్లో ఎన్నికల హడావిడి వాడి వేడిగా ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ నవంబర్ 27 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఎలక్షన్ కమిషన్ మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ మొదటి విడత నవంబర్ 27 నామినేషన్ల స్వీకరణ, రెండో విడత నామినేషన్ల స్వీకరణ నవంబర్ 30, మూడో విడత డిసెంబర్ మూడవ తేదీ నామినేషన్ స్వీకరిస్తారు. తదుపరి డిసెంబర్ 11న మొదటి విడత పోలింగ్ జరగనుంది. తదుపరి రెండవ విడత పోలింగ్ డిసెంబర్ 14 తో, మూడో విడత పోలింగ్ ప్రక్రియ డిసెంబర్ 17 తో స్థానిక ఎన్నికలు ముగియనున్నాయి. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు పై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు బహిరంగంగా తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు. అదేవిధంగా ఉమ్మడిగా కార్లలో గాని ఆటోలో గానీ వెళ్తున్న తరుణంలో చెకింగ్ లో భాగంగా నగదు 50 వేలకు మించి ఉంటే అట్టి సొమ్మును సీజ్ చేసే అవకాశం కూడా ఉంది.? అవసర నిమిత్తమై ఆరోగ్య రీత్యా గాని, లేదా ఇతరత్రా అవసరాల కొరకు నగదును తీసుకువెళ్లే వలసిన సమయం సందర్భంలో ఈ నగదుకు సంబంధించిన



పత్రాలను వెంబడవుంచుకోవాలని ఈసీ కమిషన్ తెలపడం జరిగింది. ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు పలు రకాల సూచనలు చేయడం జరుగుతుంది. సరైన పత్రాలు ఉంటేనే అనుమతి అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లే వారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు.

*** అధికారులకు చూపించాల్సిన ఆధారాలు..!**

బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం స్లిప్, వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు. ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు, వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాలి. అని ఎలక్షన్ కమిషన్ ప్రజలకు ముందస్తుగా సమాచారం తెలపడం జరిగింది.

# ఏఈ లక్ష్మీ నరసింహా పదోన్నతి పై బదిలీ

*** బి. లక్ష్మీ నరసింహ ఏఈ ఎలక్ట్రిసిటీ**



రామారెడ్డి నవంబర్ 25 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండలంలో 9 డిసెంబర్ 2022 నుండి 24 నవంబర్ 2025 వరకు అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులను నిర్వహించి పదోన్నతి పై అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ గా కామారెడ్డి జిల్లా కార్యాలయానికి వెళ్లడం జరిగింది. ఈ మూడు సంవత్సరాల కాలం విద్యుత్ శాఖ తరపున మండలంలోని విద్యుత్ వినియోగదారులకు మరియు రైతులకు సేవ చేసే అదృష్టం వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో విద్యుత్ శాఖ తరపున కొన్ని అతి ముఖ్యమైన పనులు చేయడం జరిగిందని తెలిపారు. పోసానిపేట సబ్‌స్టేషన్ పరిధిలోగల గ్రామాల చిరకాల కోరిక సబ్ స్టేషన్ కు అదనపు 33 కె.వి లైన్ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని వేయడం జరిగింది. అన్నారం సబ్ స్టేషన్ లో అదనపు 5 ఎం వి ఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం తో పాటు వివిధ సబ్ స్టేషన్లలో కంబైన్డ్ ఫీడర్స్ వల్ల విద్యుత్ అంతరాయాలను అరికట్టేందుకు 5 అదనపు 11 కెవి ఫీడర్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం. మద్దికుంట 11 కె.వి అగ్రికల్చర్ ఫీడర్ ఓవర్ లోడ్ కావడం దానికి అదనంగా 11 కెవిఫీడర్ ను ఏర్పాటు చేయడం అలాగే రామారెడ్డి సబ్ స్టేషన్ పరిధిలో గల గొల్లపల్లి ఫీడర్ కూడా అదనపు 11కెవి లైను పనులు ప్రస్తుతం జరుగుచున్నవి. మండలంలో గల అన్ని గ్రామాలలో కలిపి 576 అగ్రికల్చర్ డీడీలకు దాదాపుగా 180 ట్రాన్స్ఫార్మర్లు వరకు ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం. పెండింగ్ లో ఉన్న అగ్రికల్చర్ కనెక్షన్లకు కూడా పనులు జాప్యం లేకుండా జరిపించారు. మండలంలో అదనంగా 1,100 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ రామారెడ్డి మరియు 16 సింగిల్ ఫేస్ 25 కెవిఏ ట్రాన్స్ఫార్మర్లను రామారెడ్డి, పోసానిపేట్, కన్నాపూర్, రెడ్డి పెట్, మద్దికుంట, అన్నారం, రంగంపేట మరియు సింగరాయపల్లి గ్రామాలలో గృహ విద్యుత్ వినియోగదారులకు ఏర్పాటు చేసి అధిక లోడు భారాన్ని తగ్గించి మెరుగైన విద్యుత్ సరఫరాని అందించడం. ఇంకా కొన్ని పనులు జరుగుతున్నాయి. మండలంలో గల రామారెడ్డి, మద్దికుంట, అన్నారం మరియు సింగరాయపల్లి గ్రామాలలో ప్రమాదకరంగా ఉన్న కొన్ని స్థానాలలో రోడ్డు క్రాసింగ్ ప్రమాదాల నివారణకు అదనంగా 9.1 మీటర్ల పోల్స్ వేయడం జరిగింది. మండలంలో గల ఆయా గ్రామాల్లో పంట పొలాల వద్ద దాదాపుగా 25 కెవి ట్రాన్స్ఫార్మర్ల యొక్క సామర్థ్యాన్ని పెంచి అధిక లోడు భారం తగ్గించడం.తో పాటు మండలంలో గల వివిధ గ్రామాల్లో కొన్ని డ్యామేజ్ పోల్స్, మరియు పంట పొలాల్లో కూడా ఇంటర్ డామేజ్ పోల్స్ వేయడం జరిగింది. ఇంకా కొన్ని చేయాల్సినది కూడా ఉంది. ఇవే కాకుండా విద్యుత్ శాఖకు సంబంధించిన బిల్లింగ్, మీటర్ మరియు ఇండివిజుల్ సమస్యలను పరిష్కరించడం జరిగింది.

నా ఈ విధి నిర్వహణలో భాగంగా పైన తెలిపిన పనులు జరగడానికి సహకారం అందించిన విద్యుత్ వినియోగదారులకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు, మండలంలో గల నా తోటి అధికారులకు, ప్రత్యేకంగా మా యొక్క విద్యుత్ శాఖ సిబ్బంది.సబ్ ఇంజనీర్, ఆర్టిజెన్స్, కాంట్రాక్టర్స్ మరియు వారి సూపర్వైజర్ల మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ అలాగే మీ యొక్క సహకారాన్ని ఎల్లవేళలా విద్యుత్ శాఖకు అందిస్తూ మండలాన్ని అభివృద్ధి పథంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉద్యోగరీత్యా ట్రాన్స్ఫర్, ప్రమోషన్స్ యధావిధిగా ఉంటాయని అలాగే ఈ విధి నిర్వహణలో భాగంగా ఎవరికైనా ఇబ్బంది కలిగించినట్లయితే అన్యథా భావించకుండా సహకరించగలరని అదేవిధంగా నా వంతు సహకారం ఈ యొక్క మండలానికి కేటాయిస్తానని తెలిపారు.



# మిడ్ డే మిల్స్ ఆకస్మిక తనిఖీ

*** విశ్వహిందూ పరిషత్**

రామారెడ్డి నవంబర్ 25 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి గ్రామంలో గల బాలికల ఉన్నత పాఠశాలలో మరియు బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు తనిఖీ చేశారు.ఇందులో భాగంగా ప్రధాన ఉపాధ్యాయులు ఇతర స్టాఫ్ తో కలిసి భోజనం చేయడం జరిగింది.అలాగే పాఠశాలలో విద్య ప్రమాణాలను, విద్యార్థులకు స్పోర్ట్స్ పట్ల అవగాహన పెంపొందించాలని,ఆహార నాణ్యతను నిరంతరం పాటించాలని ప్రధాన ఉపాధ్యాయులను కోరడం జరిగింది. దీనిలో విశ్వహిందూ పరిషత్ రామారెడ్డి ప్రఖండ కార్యదర్శి కోటూరి విజయ్ కుమార్, భజరంగ్ దళ్ కామారెడ్డి జిల్లా సహాసంయోజక్ కడెం సాయికుమార్, కార్యకర్తలు సౌడం నవీన్, దండ బోయిన హరీష్ పాల్గొనడం జరిగింది.



# పోచమ్మ రేవు హై లెవల్ బ్రిడ్జ్ శంకుస్థాపన

గాంధారి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి) : స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ గాంధారి మండల కేంద్రంలోని పోచమ్మ రేవు వద్ద రూ. 4.9 కోట్ల వ్యయంతో నిర్మించబోయే హై లెవల్ బ్రిడ్జ్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, గాంధారి ప్రజలు మరియు రైతులు గత 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల నేడు నెరవేరిందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, "సంవత్సరాల తరబడి సమస్యలను ఎదుర్కొన్న రైతులకు ఈ వంతెన గొప్ప ఉపశమనాన్ని అందిస్తుంది" అని చెప్పారు. ఆయన మాటను నిలబెట్టుకుని, హామీని నెరవేర్చిన నాయకుడిగా చరిత్రలో గుర్తింపు పొందుతారని గాంధారి ప్రజలు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ శంకుస్థాపనతో గాంధారి ప్రజల అభివృద్ధి ప్రయాణంలో చారిత్రాత్మకమైన అడుగు వేసినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణం ప్రాంతీయ రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజ ప్రతినిధులు, అధికారులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ కేంద్రాన్ని పరిశీలించిన

# ఎంఈఓ శ్రీహరి, సీ డీ పీ ఓ స్వరూప





గాంధారి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి) : గాంధారి మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి మరియు పిల్లల అభివృద్ధి అధికారి స్వరూప పరిశీలించారు.ఈ సందర్భంగా, ఇలాంటి వ్యాయామ పరీక్ష కేంద్రాల ద్వారా దివ్యాంగ విద్యార్థులకు శారీరక మరియు మానసిక అభివృద్ధికి ఎంతో మేలు జరుగుతుందని వారు తెలిపారు. మండలంలోని పరిసర గ్రామాల దివ్యాంగులు ఈ క్యాంపులను వినియోగించి అభివృద్ధి సాధించుకోవాలని సూచించారు.ఈ క్యాంప్ లో డాక్టర్ స్వాతి నిర్వహించిన వ్యాయామ పరీక్షలతో పాటు, తల్లి దండ్రులకు పర్యవేక్షకురాలు భారతి తగు సూచనలు అందించారు. ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య వివరించినట్లుగా, భవిత కేంద్రంలో వ్యాయామ పరీక్షలతో పాటు ప్రత్యేక విద్యను కూడా అందించడం జరుగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీ ఆర్ పి షాయద్ మరియు దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాన్ని సమీక్షించారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు

# పేట్ సంగం ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపిక



గాంధారి, నవంబర్ 25(ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని పేట్ సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ముగ్గురు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి అండర్14 వాలీబాల్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కుమార స్వామి తెలిపారు.నిజామాబాద్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో నవంబర్ 24న జరిగిన ఎంపిక పోటీలో దివ్య శ్రీ, దీపిక, అమ్ములు అద్భుత ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు అని వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 26 నుండి 28 వరకు పెద్దపల్లి జిల్లాలో నిర్వహించబడతాయి. ఈ సమయంలో ముగ్గురు విద్యార్థినులు నిజామాబాద్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ విజయానికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.



## పద్మాజీవాడి పీఏసీఎస్

# కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ

సదాశివనగర్ నవంబర్ 25 (ప్రజాజ్యోతి) : సదాశివనగర్ మండలం పద్మాజీవాడి పీఏసీఎస్ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మనకు మనమే అభివృద్ధి సాధించుకునే వ్యవస్థ సహకార వ్యవస్థ అని, వ్యవసాయ రంగానికి ఇది అత్యవసరమని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయంపై ఆధారపడి ఉందని, సహకార వ్యవస్థ ద్వారానే స్థిర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్ సేవలు లాంటి అనేక అంశాలను సహకార సంఘాలు అందిస్తున్నాయని తెలిపారు. పీఏసీఎస్ భవనాన్ని సమయానికి పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని సొసైటీ చైర్మన్ గంగాధర్ ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## వాహనాలకు నిప్పు
# దుండగుల గుర్తింపు చెప్ప

ధర్పల్లి: నవంబర్/ 25 (ప్రజా జ్యోతి) : నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో రాత్రి మూడున్నర గంటల ప్రాంతంలో జరిగిన సంఘటన తో ప్రజలు అయోమయ,పాలవు తున్నారు వాహనాలకు రక్ష ఎవరు అంటూ సీసీ కెమెరాలు లేని స్థలాల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి అందులో ఇది ఒకటి సబ్ స్టేషన్ వద్ద పార్క్ చేసిన చెలిమెల రంజిత్ కి చెందిన మహేంద్ర ఎక్స్ యువీ కారును గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్టు తెలుస్తుంది. ఇంతకుముందు రెండు సైకిల్ మోటార్లు ఒకటి సొసైటీ వద్ద ఆంధ్ర నుంచి బతుకుతెరువు కోసం వచ్చిన వ్యక్తి చెందిన హీరో ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టినట్టు సమాచారం సబ్ స్టేషన్కు చెందిన సిబ్బంది మూడున్నర గంట ప్రాంతంలో బండి ఓనర్ కు సమాచారం ఇవ్వగా యజమాని రంజిత్ బాధతో వచ్చి చూసి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించడం తో ఎస్సై కళ్యాణి తన సిబ్బందితో కలిసి వచ్చి ఫైర్ ఇంజన్ కి ఫోన్ చేసి మంటలను అదుపు చేశారు నిందితులను త్వరలో పట్టుకుంటామని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు



# మహిళల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

* స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు
* మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ



బిక్కనూరు నవంబర్ 25 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలంలోని ఎస్ వి గార్డెన్ లో డ్వాక్రా మహిళా లకు చీరలపంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళలకు బొట్టు పెట్టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మరియు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ నిర్మాణంలో కూడా వడ్డీ లేని రుణాల్ని లక్ష రూపాయలు అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సొంతింటి కళను సహకారం చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాలు అయినప్పటికీ పురుషులతో పాటు స్త్రీలకు సమానత్వాన్ని కల్పించడం కొరకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, స్త్రీ అన్ని రంగాల్లో రాణించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి ఎల్లవేళలా ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన ప్రతి ఒక్క పథకం కూడా మహిళా పేరుతోనే అమలు చేస్తున్నామని, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం కొత్త కొత్త పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జిల్లా దళిత సంఘం నాయకుడికి
# ఘనంగా వీడ్కోలు

ఇందల్వాయి (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 25 : ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన కమ్మరి గంగాధర్ అంత్యక్రియల్లో పాల్గొన్న దళితసంఘాల జిల్లా నాయకులు... ఇందాల్వాయ్ 25 నవంబర్, నిజామాబాద్ జిల్లా దళిత సంఘం నాయకుడు కమ్మరి గంగాధర్ ( 62 ) అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ దవాఖానలో చేరిన అనంతరం చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. మంగళవారం ఇందాల్వాయ్ స్వగ్రామంలో ఆయన అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘం జిల్లా నాయకులు ఎడ్ల రాము, బంగారు సాయిలు, కేప్పల్లి రవి, గాదె సురేష్, ఇందాల్వాయ్ మాజీ సర్పంచ్ పాశం కుమార్, నర్సింలు రాములు రవి గంగాధర్ గంగారం నిజామాబాద్ 6వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ లు కమ్మరి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అందరితోనూ కలుపుగోలుగా ఉండే కమ్మరి గంగాధర్ అకాలమరణం తీరనిలోటు అని దళితసంఘాల నాయకులు పేర్కొన్నారు. జిల్లాలో దళిత బహుజనుల సమస్యల పరిష్కారం కోసం పోరాడటంతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల తరపున జోగిని దురాచార వ్యవస్థ నుంచి విముక్తి పొందిన మహిళలకు ప్రభుత్వం తరపున పునవాసం కల్పించేందుకు రుణాలను అందించడానికి కమ్మరి

# గ్రామ ఆదర్శ రైతులకు సన్మాన సభ



మోర్తాడ్ నవంబర్ 25(ప్రజా జ్యోతి) మోర్తాడ్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో గ్రామ ఆదర్శ రైతులకు సన్మానం మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రీజినల్ చైర్పర్సన్ డాక్టర్ మేదరి రాజన్న రీజినల్ కోఆర్డినేటర్ సుధీర్ బాబు డిస్టిక్ చైర్పర్సన్ మామిడాల మనోహర్ క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ ప్రోగ్రాం చైర్మన్ పరస దేవన్న క్లబ్ ట్రెజరర్ నిమ్మరాజన్న పూలమాలవేసి సన్మానించారు. రీజినల్ చైర్పర్సన్ రాజన్న మాట్లాడుతూ గతంలో చేస్తున్న వ్యవసాయానికి ఇప్పుడు చేస్తున్న వ్యవసాయానికి చాలా తేడా ఉందని నూతన పనిముట్లతో వ్యవసాయాన్ని చేస్తూ పంట దిగుబడి ఎంతో చేస్తున్నారని అన్నారు. వ్యవసాయదారులకు సరైన గుర్తింపు లేదని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సరైన గుర్తింపు అందిస్తున్నామని అన్నారు. అధిక వర్షాల వల్ల పంట చేతుకు రావడంలేదని రోడ్లపై ఆరబోయడం అకాల వర్షాల వల్ల నీటిలో కొట్టుకుపోవడం చాలా బాధాకరమని తెలిపారు. లైన్స్ క్లబ్ లో నూతన సభ్యత్వాలకు ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. రైతుబిడ్డ రైతే రాజు రైతే దేశానికి వెన్న ముక్క, రైతు రాజ్యం అన్న పేర్లు ఎంత బాగున్నా చేతికి అందిన పంట గిట్టుబాటు ధర వచ్చినప్పుడు మాత్రమే రైతు రాజుగా నిలబడతాడని అన్నారు. మోర్తాడ్ లైన్స్ క్లబ్ లో మొత్తం 35 మంది సభ్యులు ఉన్నారని అందులో 27 మంది వ్యవసాయదారులే ఉండడం చాలా గర్వకారణం తెలిపారు. అలాంటి వ్యవసాయదారులు అందరినీ సన్మానించుకోవడం ఆనందదాయకం అన్నారు. లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320డి ఆధ్వర్యంలో ఉత్తమ రైతులకు సన్మానచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎంపీడీవో

కమ్మర్ పల్లి, నవంబర్ 25, ప్రజా జ్యోతి : కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఉప్లూర్,ఆర్ఆర్ నగర్, నాగపూర్ గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఒక్కొక్కటిగా సందర్శించి,అక్కడి సౌకర్యాలు,భద్రతా ఏర్పాట్లు,తాగునీటి వ్యవస్థ,విద్యుత్ సరఫరా,టాయిలెట్ సదుపాయాలు వంటి అంశాలను పరిశీలించారు. అధికారులు ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సమయానుకూలంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించరు. అయన వెంట ఎంపీవో సదాశివ్, గ్రామాల కార్యదర్శి సంధ్య లు ఉన్నారు.




## మద్యం తాగి వాహనాలు నడిపిన వారికీ జైలు శిక్ష

ఇందల్వాయి, నవంబర్ 25,(ప్రజా జ్యోతి న్యూస్): మండల కేంద్రంలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల క్రితం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా కామారెడ్డి జిల్లా, అమర్ల బండ గ్రామానికి చెందినా ముజ్జోడ దత్తురావు, వయసు (40),ఆరెపల్లి గ్రామానికి చెందినా ఎర్రగుల్ల మల్లేష్ వయసు (48),అనే ఇద్దరు వ్యక్తులు డ్రాంక్ అండ్ డ్రైవ్ లో దొరికినట్లు ఎస్.ఐ సందీప్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారి ఇద్దరిని కోర్ట్ లో హాజరుపరచగా స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అయినా నిజామాబాదు న్యాయమూర్తి అమ్మద్ 7 రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు. తాగి వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరం కావున తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా విధించడంతోపాటు జైలు శిక్ష ఉంటుందని ఆయన తెలిపారు.


# నవంబరు 26 రాజ్యాంగం స్వీకరణ దినోత్సవం..!

*** ఆర్ .రాంమ్మూర్తి**

రామారెడ్డి నవంబర్ 25 (ప్రజాజ్యోతి) : ప్రతి సంవత్సరం నవంబర్ 26న మన దేశం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటోంది. దీన్నే సంవిధాన్ దివస్ అని కూడా అంటారు. ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవం గా కూడా జరుపుకుంటారు. 1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగాన్ని దత్తత చేసుకుంది. అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించింది. ఆ తర్వాత 1950 జనవరి 26 నుంచి భారత్‌లో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఐతే ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని మాత్రమే దేశ ప్రజలు ఎక్కువగా జరుపుకుంటున్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి ఈ ఏడాది నవంబరు 26 నాటికి 75 వసంతాల




సందర్భంలో రాజ్యాంగ ఉత్సవాలను నిర్వహించుకోబోతున్నాం. 'రాజ్యాంగం' అనే పవిత్ర గ్రంధాన్ని ఈ దేశంలోని అణగారిన జాతుల వారికి ప్రసాదించిన గొప్ప సామాజిక పరివర్తకుడు అంబేద్కర్. కుల వ్యవస్థ నిర్మూలన, హింసలేని, దోపిడీలేని శాంతియుత, సాంఘిక వ్యవస్థ నిర్మాణానికి దారి చూపిన అంబేద్కర్ ధార్మికుడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ద్వారా అంటరానితనం రద్దు చేసినంత మాత్రాన దళితులే తమ వర్గంగా భావించనక్కర్లేదు. భారతీయులందరికీ గర్వకారణమే. అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేకూర్చబడింది . అలాగే రాజ్యాంగంలో గిరిజనులకు 5,6 షెడ్యూళ్ల ద్వారా ప్రత్యేక స్థానం కల్పించినందుకు ఆదిమ తెగల ప్రజలు రుణపడి ఉన్నారు. ఇలా భారత జాతినే కాదు ప్రపంచ శాంతి సౌభాగ్యాలను కోరుకున్న అందరివాడుగా ముద్రపడిన డా. భీమ్ రావ్ రాంజీ




అంబేద్కర్ దళితుడిగా అనుభవించిన కష్టాలు మరెవరికి రాకూడదని అంటరానితనం పేరిట జరుగుతున్న వివక్షను తొలగించడానికి ఇరవయ్యేళ్లకే కులాల సమస్యను గ్రంథస్థం చేసిన మహామేధావి బాబాసాహెబ్ అంబేద్కర్. మేధో సంపత్తికి , అపార దేశభక్తికి మన భారత రాజ్యాంగమే నిదర్శనం.

*** 1990లో అంబేద్కర్ కు అత్యున్నత భారతరత్న...!**

ప్రకటించినప్పుడు అగ్రకుల నాయకులు అసహనం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 ఏళ్ళు గడుస్తున్నా అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రకారం దళిత, ఆదివాసీ గిరిజనుల వెనుకబాటుతనానికి గల కారణాలను ఇప్పటి వరకు కేంద్ర, రాష్ట్రాల్లోని పాలకులు చిత్తశుద్ధితో అధ్యయనం చేసిన దాఖలాలు లేవు. రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఆదివాసీ గిరిజనులకు చోటు కల్పించిన ప్రత్యేక హక్కులు, చట్టాలు రిజర్వేషన్లు గమనిస్తే అంబేద్కరును గిరిజనుల తొలి ఆత్మ బంధువుగా పరిగణించవచ్చు. ఈ దేశంలో మూలజాతులను క్రూరంగా అణచివేశారు. ఇక్కడ స్థిరపడిన ఆర్యుల కంటే ముందు మన దేశంలో వర్ణవ్యవస్థ, కుల వ్యవస్థలు లేవు. ఇవి ఏర్పడిన తర్వాత పరిణామాలు మారాయి. దేశ జనాభాలో 85 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలు చట్టసభల్లో అధికారాన్ని కైవసం చేసుకోవాలన్న ముందుచూపుతో రిజర్వేషన్లు, రాజ్యాధికారం అనే సంకల్పాన్ని ప్రకటించారు అంబేద్కర్. 1946లో ప్రణాళికల్ని రాజ్యాంగ నిర్మాణానికి అడుగు పెట్టినప్పుడు సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ఆకళింపు చేసుకొని బాహ్య సమాజానికి సుదూరంలో వున్న ఆటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ తెగల అభివృద్ధి గురించి ఆలోచన చేశారు.

*** 1950 జనవరి 26 నుండి అమల్లోకి...!**

వచ్చిన రాజ్యాంగంలో 744 తెగల ఆదిమ గిరిజన జీవితాలను మెరుగుపరిచేందుకు 5 , 6 షెడ్యూళ్లను ప్రత్యేకంగా ప్రవేశ పెట్టడం జరిగింది. రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్, కేరళ , బీహార్ , కర్ణాటక రాష్ట్రాలు ఉండగా ఆరవ షెడ్యూల్ లో జార్ఖండ్, మణిపూర్, సిక్కిం, నాగాలాండ్, త్రిపుర, మిజోరాం, గోవా, మేఘాలయ రాష్ట్రాలకు చెందిన మొత్తం 744 తెగల ఆదివాసీలు సుమారు 10.4 కోట్ల మంది (దేశ జనాభాలో 8.6 శాతం) ఉన్నారు. 5వ షెడ్యూల్ భూభాగంలోని గిరిజనులకు ప్రత్యేకమైన హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లు కల్పించగా ప్రత్యేకంగా 6వ షెడ్యూల్ భూభాగంలోని ఈశాన్య రాష్ట్రాలకు చెందిన గిరిజనులకు స్వయం పరిపాలనాధికారాలు కట్టబెట్టారు. రాజ్యాంగంలో లిఖించ బడ్డ 12 షెడ్యూళ్లలో అంబేద్కర్ ప్రత్యేకించి రెండు షెడ్యూళ్లు (5,6) గిరిజనులకు కేటాయించడం గొప్ప విషయం. గిరిజనులకు అది ఒక వరం. కాని దేశానికి స్వాతంత్ర్యం లభించి 77 ఏళ్లు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 74 ఏళ్లు గడిచినా రాజ్యాంగంలో చూచించబడ్డ ఆదివాసీ హక్కులు, రిజర్వేషన్లు, వారికి తగిన రక్షణ కల్పించిన జాడ కన్పించట్లేదు. 'దున్నేవాడికే భూమి' చెందాలనే ఆర్థికవాద సిద్ధాంతం ననుసరించి భూమితోపాటు ప్రకృతి వనరులు, ఆర్థిక సంస్థల్ని జాతీయ చేయాలన్నారు అంబేద్కర్. కులం పునాదుల మీద ఒక జాతిని నిర్మించలేమని అన్ని రకాల ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలను తుడిచివేయాలని కోరుకున్నారు.

*** దేశంలో నిరాదరణకు..!**

గుర్తైన కుల,మత, ప్రాంత, జాతి తదితర వివిధ అస్థిత్వాల వాస్తవ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సమగ్ర ప్రణాళికల్ని రూపొందించాల్సిన ప్రభుత్వాలు వనరులను దోచుకునేందుకు ఆదివాసీ ప్రాంతాలను బహుళజాతి కంపెనీల అనుకూల అభివృద్ధి పంథాను అనుసరిస్తున్నాయి. నేడు అస్థిత్వ పోరాటంలో ఎదురీదుతున్న ఆదివాసీలు, వీరి రిజర్వేషన్లలో అసమతుల్యత వల్ల దిక్కుతోచని స్థితిలో పరాధీనతకు, నిరాదరణకు గురవుతున్నారు. దీనికి కారణం రాజకీయ లబ్ది కోసం వివిధ పాలక వర్గాలు కొన్నేళ్లుగా అవలంభిస్తున్న అసంబద్ధ విధానాలే అంబేద్కర్ ఆశయ సిద్ధిని ఆటంక పరుస్తున్నాయి. రాజ్యాంగం ప్రకారం ఇప్పుడున్న ప్రభుత్వాలు అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని పాలనను సవ్యంగా కొనసాగిస్తే అణగారిన వర్గాల వారికి అభివృద్ధి ఫలాలు చేరుతాయి.

## అక్రమ ఇసుక రవాణా చేస్తూ రెండు ట్రాక్టర్ పట్టివేత

మోర్తాడ్ నవంబర్ 25(ప్రజా జ్యోతి ) మండలంలోని భట్టాపూర్ గ్రామ శివారులో పెద్ద వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తు వర్షా కొండ గ్రామ దిశగా వెళ్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను టీజీ16టి 4006 టీఎస్23బి 5755లను పట్టుకొని విచారణ చేపడుతున్నామని ఎర్గట్ల ఎస్సై పి రాజేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భట్టాపూర్ గ్రామ శివారులో పెద్దవాగు నుండి సరైన అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని ట్రాక్టర్లను నిందితులను పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేశామని తెలిపారు.



## ఆర్థిక సదికారత అంశం మీద విద్యార్థులకు అవగాహన



కమ్మర్ పల్లి, నవంబర్ 25, ప్రజా జ్యోతి : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి పీఎంశ్రీ పాఠశాలలో మంగళవారం రోజున ఫైనాన్సియల్ లీటరసీ (ఆర్థిక సాధికారత) అనే అంశం పైన విద్యార్థులకు చౌట్ పల్లి ఎస్ బి ఐ మేనేజర్ అవగాహన కల్పించినారు, దీనితో పాటు ఇన్స్యూరెన్స్ అనే అంశం పైన ఒరియంటల్ ఇన్స్యూరెన్స్ ఆఫీసర్ మహేందర్ మెట్పల్లి తో అవగాహనా కల్పించడం జరిగింది. అంతే కాకుండా పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యార్థులకు ఆటలు ఆడించి బహుమతులు, స్నాక్స్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి నేర ఆంధ్రయ్య గారు మరియు ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు K శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి

నిజామాబాద్ రూరల్: నవంబర్, 25 (ప్రజా జ్యోతి) : తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ సీ బీ సీ ఎస్ ఒకటవ,మూడవ,ఐదవ, సెమిస్టర్ (రెగ్యులర్) మరియు రెండవ, నాల్గవ, ఆరవ, సెమిస్టర్ (2021, 2022, 2023, 2024, 2025 బ్యాచ్‌ల) బ్యాక్ లాగ్ థియరీ పరీక్షలు ఉమ్మడి జిల్లా వ్యాపితంగా 30 సెంటర్లలో జరుగుచున్నవి. ఐదవ రోజు ఉదయం జరిగిన పరీక్షలకు 5786 మంది విద్యార్థులు ఉండగా 5537 మంది విద్యార్థులు హాజరు అయ్యారు 249 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 5070 మంది విద్యార్థులు ఉండగా 4618 మంది విద్యార్థులు హాజరు కాగా 452 మంది విద్యార్థులు గైరాజరయ్యారని. ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్ తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం




నిజామాబాద్ రూరల్: నవంబర్, 25 (ప్రజా జ్యోతి) : నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు మంగళవారం అంతర్జాతీయ మహిళా హింసా దినోత్సవ కార్యక్రమం సఖీ సెంటర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ప్రస్తుత సమాజంలోగృహహింస , వరకట్న వేధింపుల కేసులు కాస్త వరకు తగ్గుముఖం పట్టినప్పటికీ సైబర్ నేరగాళ్ల వేధింపుల బారిన మహిళలు, పురుషులు ఎక్కువగాబాధపడుతున్నారని ప్రముఖ వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. అనవసర యాప్ ల వాడకం వ్యక్తిగత సమాచారాన్ని మొబైల్ లో ఉంచడం ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు. ఎవరికి వారు ఇబ్బందులు పడకుండా ఉండడం వారి చేతుల్లోనే ఉంటుందని మహిళా హింస వ్యతిరేక దినోత్సవ సందర్భంగా వారు పేర్కొన్నారు. స్త్రీ శక్తి ఎంతో గొప్పదని కానీ ఆ శక్తిని మనం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో గల న్యూ అంబేద్కర్ భవన్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సఖి వన్ స్టాప్ సెంటర్, మహిళా, శిశు ,దివ్యాంగుల, వయో వృద్ధుల, ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ నిజామాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేఖ దినోత్సవ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేటి ప్రస్తుత సమాజంలో ఎక్కువగా గృహహింస లాంటి కేసులు చాలావరకు తగ్గుముఖం పట్టినప్పటికీ డిజిటల్ వయోలెన్స్ అలాగే సైబర్ క్రైమ్ నేరగాళ్ల వేధింపులతో ఎక్కువమంది మహిళలు యువతులు అలాగే లింగ వివక్ష లేకుండా మగవారు సైతం తీవ్ర ఇబ్బందుల బారిన పడుతున్నారని తెలిపారు. అలాగే ఎక్కువగా సోషల్ మీడియా వాడడం వల్ల తమ వ్యక్తిగత విషయాలకు సంబంధించి తమ వ్యక్తిగత ఫోటోలు సైతం బయటకు రావడం ద్వారా వారు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ లకు సైతం పాల్పడుతున్న ఘటనలు సైతం కొక్కొల్లులుగా ఫిర్యాదులు రావడం జరుగుతుందని తెలిపారు. ఎప్పుడైనా తమ వ్యక్తిగత సమాచారాన్ని ఫోటోలను అనవసర యాప్లను ఓపెన్ చేయడము లాంటివి చేయవద్దని సూచించారు. మన భారతదేశంలో ఎక్కువగా మహిళల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు. కానీ అలాంటి స్త్రీ శక్తిని మనం సద్వినియోగం చేసుకోవడం లేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వా రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం తాను పోలీస్ శాఖలో విధులు చేపట్టిన సమయంలో ఎక్కువగా వరకట్న వేధింపుల కేసులు మరియు ఇతర కేసులు ఎక్కువగా వచ్చేవి అని కానీ ప్రస్తుతం అవి తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రస్తుతం ఎక్కువగా సోషల్ మీడియా డిజిటల్ అరాస్మెంట్ లాంటి కేసులు ఎక్కువగా చూడడం జరుగుతుందని తెలిపారు. అలాగే సోషల్ మీడియా సోషల్ వాట్సాప్, ఫేస్బుక్ , ఇంస్టాగ్రామ్ ఇలాంటి ఎన్నో రకాల ఫైల్స్ ఓపెన్ చేయడము పిల్లలకు మొబైల్ ఫోన్స్ ఇవ్వడం అలాగే ఉద్యోగులు మారుతున్న కాలానుగుణంగా మహిళలు పురుషులు కలిసి ఒకే చోట పని చేయడము అలాగే ప్రేమ మరియు కో ఎడ్యుకేషన్ లో యువత కలిసి తిరగడము, ప్రేమ ఎడ్యుకేషన్ ఫోన్స్ ఎక్కువ వాడడం వల్ల ఇలాంటి డిజిటల్ అరాస్మెంట్ కేసులు నమోదు కావడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ఖచ్చితంగా నిఘా ఉంచాలని సూచించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎస్ కిరణ్ కుమార్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి .రాజశ్రీ స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య మరియు మహిళా కమిషన్ సభ్యురాలు సూదాం లక్ష్మి లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎక్కువగా మహిళలు శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా ఎంతో దృఢంగా ఉంటారని తెలిపారు. అయితే ఎక్కువగా మహిళల్లో డిజిటల్ ఎమోషన్ సెక్సువల్ అరేంజ్మెంట్ మరియు ఆర్థిక లావాదేవీల వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అసలు ఏ రకంగా చెప్పినప్పటికీ చూస్తున్న పరిస్థితులను బట్టి ఎక్కువగా మొబైల్ ఫోన్లు వాడడం మరియు అనవసర యాప్లు వాడకం మరియు తమ వ్యక్తిగత సమాచారాన్ని ఫోన్లో ఉంచడం ద్వారా ఆ వ్యక్తిగత సమాచారం ఇతరులకు చేరడం ద్వారా ఫోటోలు మార్ఫింగ్ అనేటివి చాలా జరుగుతున్నాయని తెలిపారు ఎప్పుడైతే ఫోటో మార్ఫింగ్ లు ఇలాంటివి జరిగినప్పుడు కుటుంబ కలహాలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో బిగుసుకు పోతున్నారని వారు తెలిపారు. ప్రస్తుతం వస్తున్న ఏదైతే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వస్తున్న వీడియోలు ఫోటోసు ఏది నిజం ఏది అబద్ధం అనేది తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఫోన్స్ లో వాడకము మరియు వాటిలో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఉంచడము ఇతర యాప్లు వాడడం తక్కువ చేసుకోవాలని సూచించారు. అలాగే 24 గంటలపాటు ఆ పని ఈ పని ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ స్నేహ సొసైటీ ప్రాజెక్టు నిర్వహిస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది 24 గంటలు సేవలందించడం జరుగుతుందని తెలిపారు. సఖి వన్ స్టాప్ సెంటర్ 2017లో ఏర్పడినప్పటికీ గత 8 సంవత్సరాలుగా పేద ధనిక ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండ చట్ట ప్రకారంగా బాధిత మహిళలకు నిర్విరామంగా సేవాలందించడం తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి అధ్యక్షత వహించగా, శ్రీలత, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, గైనకాలజిస్ట్ డాక్టర్ అరుణ రేఖ సఖి వన్ స్టాప్ సెంటర్ ,సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భానుప్రియ పాల్గొని ప్రసంగించారు. సైబర్ క్రైమ్ డీఎస్పి వెంకటేశ్వరరావు, సిఐ శ్రీనివాసరావు సైబర్ క్రైమ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులు, స్నేహ సొసైటీ దివ్యాంగులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.




## దేశ భవిష్యత్ కి పునాదిగా నిల్చిన మాత రమాయికి సెల్యూట్

ఆర్మూర్, నవంబర్25 (ప్రజాజ్యోతి) : ఆర్మూర్ తెలంగాణ బీసీ ఎస్సి ఎస్టీ జాక్ యువనేత గడ్డం హరీష్ గౌడ్ ముంబై మహానగరానికి విచ్చేసిన సందర్భంగా ఎంటిబిఎఫ్ కన్వీనర్లు జి.శంకర్ మాలజీ, మూలనివాసి మాలజీ, అశోక్ యాదవ్ జైభీంతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ బృందం ముంబై వర్లినాకా ప్రాంతంలో ఉన్న భారతదేశ బహుజనుల మాతృమూర్తి "మాత రమాయి అంబేద్కర్ స్మారక్ స్థల్" (సమాధి)ని సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సమాధి సాక్షిగా హరీష్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో అణచివేతకు గురైన సబ్బండ బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలందరి భవిష్యత్తు సంక్షేమంకై తన జీవిత సర్వస్వాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగమూర్తి రమాయి తల్లీ అని కొనియాడారు. ఆమె సహకారం వలన బాబాసాహెబ్ అంబేద్కర్ విశ్వజ్ఞానిగా, ప్రపంచ మేధో నాయకుడిగా ఎదిగారని, ఆ మహాతల్లి అంబేద్కర్ కి చేసిన త్యాగం వల్లనే నేడు యావత్ దేశ ప్రజలు రాజ్యాంగ ప్రతిఫలాలు పొందుతున్నారని అన్నారు. ఆ మాత ఆకాంక్షల్ని దృష్టిలో ఉంచుకొని బహుజనులంతా ఉద్యమిస్తూ రాజకీయ అధికారం సాధించాలని అదొక్కటే ఆమెకు మనం ఇచ్చే అసలైన నివాళి అని సూచించారు. అయితే నేటి యువతరం మన సమాజ క్షేమంకై త్యాగం చేసిన మహనీయుల జీవిత చరిత్రను అధ్యయనం చేస్తూ వారు చూపిన మార్గంలో ప్రయాణించి సత్ఫలితాలను సాధించవల్సిన ఆవశ్యకత ఎంతోందని హరీష్ నొక్కి చెప్పారు.




## నూతన డీఈ గా
## బాధ్యతలు స్వీకరించిన హరిచంద్ నాయక్

ఇందల్వాయి, నవంబర్ 25,(ప్రజా జ్యోతి న్యూస్): డిచ్పల్లి మండల నూతన విద్యుత్ శాఖ డిఈ గా బాధ్యతలు స్వీకరించిన హరిచంద్ నాయక్ ను మండల కేంద్రంలోని రంజిత్ నాయక్ తాండ గ్రామానికి చెందిన తాండ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్చంతో మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఇతను ఇంతకుముందు నిర్మల్ జిల్లా డిఈ గా పనిచేసి బదిలీ పై డిచ్పల్లి మండల డివిజన్ కు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మారుతి నాయక్, రంజిత్ నాయక్ గ్రామ సర్పంచ్ సీతారాం నాయక్, బిజెపి ఎస్టీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సురేందర్ నాయక్, మోహన్ నాయక్, రాజు నాయక్, వెంగల్ నాయక్,భీమ్ సింగ్ నాయక్, పూజారి చందర్ నాయక్, రెడ్డి నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు
## దూరంగా ఉండాలి

రెంజల్, నవంబర్ 25 (ప్రజాజ్యోతి) : రెంజల్ మండల కేంద్రంలో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల లో రెండు రోజుల టోభాకో ఫ్రీ యూత్ కంపెయిన్ నిర్వహించడం జరిగిందని రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సహిస్తా ఫిర్దోస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సాహిస్తా మాట్లాడుతూ గుట్కా టొబాకో వంటి మత్తు పదార్థాలు వాడడం వల్ల యువత కాన్సర్ బారిన పడి ఆర్థికంగా మరియు ఆరోగ్యపరంగా నష్టపోతారని ఆమె తెలియజేసారు. విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా వాటికి దూరంగా ఉండటానికి కొన్ని ముఖ్యమైన సూచనలను ఆమె సూచించారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లలను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ
# మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్



రెంజల్, నవంబర్ 25 (ప్రజాజ్యోతి) : రెంజల్ మండల కేంద్రంలో మంగళవారం రోజున రెంజల్ మండలానికి సంబంధించి చేప పిల్లలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు రెంజల్ మండలంలో గల అన్ని గ్రామాలకు కలిపి చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు . ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాల వారిని అభివృద్ధి పథంలో నడిపే దిశగా పని చేస్తుందని ఆయన కొనియాడారు. రెంజల్ మండలనికి సంబంధించి 12 లక్షల పైచిలుకు చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మత్స్య కారుల జీవనం చేప పిల్లలపై ఆధారపడి ఉంది కాబట్టి చేప పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మత్స్యకారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. నాణ్యతతో కూడిన చేప పిల్లలను మత్స్యకారులకు అందించాలని అధికారులకు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్,ఎంపీవో రఫీక్, మండల నాయకులు సాయిబాబా గౌడ్, సాయ గౌడ్, వెంకట్, అనిల్, కార్తీక్, కిరణ్, శ్రీకాంత్,రవి,ఇందిరా, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, శ్రీనివాస్,మత్స్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో వేడి తగ్గిన రాజకీయం

*** సర్పంచ్ ఎస్సీ రిజర్వేషన్‌తో రాజకీయ హాట్‌వేవ్ కూల్‌డౌన్ – వ్యాపారాలపై కూడా ప్రభావం**

నిజామాబాదు రూరల్, నవంబర్, 25 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండల కేంద్రంలో గత కొన్ని వారాలుగా ఉక్కపోతకు మించిన రాజకీయ వేడి నెలకొంది. సర్పంచ్ పదవి ఎవరి దక్కుతుందనే ప్రశ్న చుట్టూ గ్రామం మొత్తం మండి పోతూ వచ్చింది. కానీ తాజాగా రిజర్వేషన్ జాబితా విడుదలై సర్పంచ్ స్థానాన్ని ఎస్సీ జనరల్ రిజర్వ్‌గా నిర్ణయించడంతో, ఈ వేడి ఒక్కసారిగా చల్లారిపోయింది. రాజకీయ అరేనాలో ఎదురెదురుగా నిలిచిన అనేక మంది ఆశావాదులు అదైమాయమై... గ్రామం నిద్రలోకి వెళ్లినట్టుగా నిశ్శబ్దం నెలకొంది. సీటు రిజర్వేషన్ వెలువడకముందు పెద్ద నాయకుల నుండి యువ జట్టువరకు—అందరూ బహిరంగంగానీ సర్పంచ్ బరిలోకి దిగేందుకు పరుగులు తీశారు. హోటళ్ల దగ్గర, పాన్ షాపుల వద్ద, టీ స్టాళ్ల పక్కన జరిగిన చర్చలకు పరవళ్లు ఎత్తేంత రాజకీయ మంట. ఒక్కో నాయకుడు తన వర్గాన్ని బలపరచుకుంటూ, రాత్రి వేళ్ల దాకా వ్యూహాలు వేయడం, అనుచరులు చూపిన చురుకుదనం... మొత్తం గ్రామానికి ఎన్నికల వాతావరణం తీసుకొచ్చింది. కానీ రిజర్వేషన్ జాబితా ఒకే సారి ఈ వేడిని ఆపేసింది. ఏవేవో లెక్కలు వేసుకున్నవాళ్లు పక్కకు తప్పుకోగా, ఎస్సీ వర్గం నుండి కొత్త పేర్లు వినిపించడం మొదలైంది. కొత్త నాయకులు ముందుకు వస్తుండడంతో



గ్రామంలో రాజకీయ లెక్కలు కొత్త దారులు పడుతున్నాయి. ఎవరికి ఎంత బలం? ఏ పార్టీ ఎవరి వైపు మొగ్గు చూపుతుందో? అన్నది కొత్త చర్చగా మారింది.

*** రిజర్వేషన్ ప్రభావం... రాజకీయాలకే కాదు – వ్యాపారాలకు కూడ**

సర్పంచ్ రేసులో ఉన్న పెద్ద పెద్ద నాయకులు, అనుచరులు, గుమిగూడే గుంపులతో మండల కేంద్రంలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, చికెన్ షాపులు రోజంతా కిటకిటలాడేవి. కానీ రిజర్వేషన్ మారిన నాటి నుండి గ్రామంలో రాజకీయ సందడే తగ్గిపోవడంతో వ్యాపారం కూడా గణనీయంగా పడిపోయిందని వ్యాపారులు చెబుతున్నారు. హోటల్ యజమానులు, చికెన్ సెంటర్ వ్యాపారస్తులు ఇలా అంటున్నారు: “రెండు వారాల క్రితమే మాదగ్గర గిరాకీకి బ్రేక్‌లు లేకుండా ఉండేది. నాయకులు, వర్గాలు, అనుచరులు... అందరూ గుంపులుగా వచ్చేవారు. ఇప్పుడు రిజర్వేషన్ మారిన తర్వాత ఒక్కసారిగా జన సందడి తగ్గిపోయింది” అని అంటున్నారు. ముఖ్యంగా చికెన్ సెంటర్ దగ్గర రాత్రికి రాత్రే అమ్మకాలు పడిపోయాయని, రాజకీయ చర్చలు తగ్గడంతో అక్కడి కిరాణీ, టీ షాపులకూ అదే పరిస్థితి వచ్చిందని వారు చెబుతున్నారు.

*** గ్రామం నిశ్శబ్దం – నాయకులు కొత్త లెక్కలు**

గ్రామ పెద్దలు కూడా ఈ నిశ్శబ్దాన్ని గమనిస్తున్నారు. “ముందు రాజకీయాలు మండి పోయాయి... ఇప్పుడు హఠాత్తుగా చల్లబడిపోయాయి. సీటు మారకముందు ఎవరూ నిశ్శబ్దంగా ఉండేవారు కాదు... ఇప్పుడు ఎవరూ బయటకే రావడం లేదు” అని నవ్వుకుంటూ చెబుతున్నారు.

అయితే ఇది తాత్కాలిక నిశ్శబ్దమేనని అనుభవజ్ఞుల అభిప్రాయం. కొత్త రిజర్వేషన్‌కు తగ్గట్టు పార్టీలు కొత్త అభ్యర్థుల వెతుకులో పడ్డాయి. ఒకసారి పేర్లు ఖరారైతే, మరోసారి ప్రచారసుడులు, వ్యూహాల మీటింగులు, గుమిగూడే జనసందడి మళ్లీ మొదలవుతుందనడం ఖాయం. మొత్తానికి...సర్పంచ్ సీటు రిజర్వేషన్ మారడంతో సిరికొండలో రాజకీయ దిశ ఒక్కసారిగా మారిపోయింది. పాత సమీకరణాలు శిథిలమవగా, కొత్తగ బరిలోకి ఎవరు వస్తారన్న ఆశక్తి పెరిగింది. అదే సమయంలో రాజకీయ సందడికి అలవాటు పడిన స్థానిక వ్యాపారులు ఇప్పుడు గిరాకీ తగ్గడంతో చిన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజకీయాలు మళ్లీ వేడెక్కినా... వ్యాపారాల గిరాకీ తిరిగి పెరిగినా...సిరికొండలోని ప్రజలు ఇప్పుడు కొత్త అభ్యర్థుల గురించే చర్చలు మొదలుపెట్టారు. సర్పంచ్ బరిలో ఉన్న నాయకులు ఇప్పుడు ఉప సర్పంచ్ రేసులో ఉండడానికి ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామ ప్రజలు ముచ్చట్లు మొదలుపెట్టారు. సిరికొండ సెకండ్ విడుద నవంబర్ 30 నామినేషన్ ఉంది ఎవరు నామినేషన్ వేస్తారు? ఎంతమంది వేస్తారు? అనేది ఆదివారం వరకు ఓపిక పట్టాల్సిందే.